# నిరుడు వేసిన ముగ్గు

పాండ్రంగి సుబ్రమణి



పెన్షన్ సెక్షన్‌కి నామినేటెడ్ థారిటీగా చార్జీ తీసుకొని మూడు ల్లవుతూంది. పెన్షన్ పే మెంటు ఆర్డరుని మంజూరు చేస్తున్నప్పుడు. లుచోట్ల పలు కోణాలలో సంతకాలు పెట్టాలి. పేపరును పరీక్షించడం ాట అటుంచి సంతకాలు పెట్ట ానికే నిమిషాలు పడుతుంది. అలా ంతకాలు పెట్టున్నప్పుడు, ఆర్డినెన్సు ర్డరుకి జతచేసి ఉంచే విధవరాం్ర్డ ొటోలపైన కూడా అడ్డంగా ఒక ంతకం పెట్టాలి. అప్పుడు మనసు తర ంగా రెపరెప కొట్టుకుంటూంది. చిరు వయసు ోనే భర్తలను కోల్పో యిన స్త్రీల ముఖాలను ూస్తుంటే గుండె అలజడి చేస్తుంది. భారతీయ ం(ప్రదాయాల సరిహద్దుల నడుమ ఓ ైందవ విధవ స్త్రీ భవిష్యత్తు నడవమ్మట ఎలా డుగులు వేయాలో ఊహించుకుంటేనే ంపరం కలుగుతుంది. చిరుప్రాయంలో భర్తను ోల్పోయి, సామాజిక ప్రవాహానికి దూరంగా ొలగి, ఒదిగి జీవించే మా అక్కయ్య కళ్ళ ుందు మెదుల్తుంది. నాలో రాపిడి చేసే ద్వేగాల కారణాన, పెన్షన్ కేసు లను సెన్సి ివ్‌గా చూడటం అలవాటయింది. కొన్ని ందర్భాలలో కేసు లను రిజెక్టు చేస్తున్నప్పుడు స్థిమితంగా ఫీలవుతుంటాను.

ఆ రోజు సాయంత్రం హెడ్‌క్లర్కు మూడు కేసుల్ని స్వయంగా పట్టుకు వచ్చి నా బల్ల ముందుంచాడు. "కమీషనరు టూరుకి వెళ్తు న్నారు. ఈ కేసుల్ని గాని చూసి ఇస్తే చెక్కు ఇష్యూ చేసి వెళదతానన్నారు." నేను బదు లివ్వకుండా చూస్తున్న ఫైలుని పూర్తిచేసి, ఆయ నకు సీటు ఆఫర్ చేసి, మూడు కేసుల్నీ అందుకున్నాను. మొదటిది సాంక్షన్ చేసి రెండ వది చూస్తున్నప్పుడు, నా పేనా ఫొటో పైన అడ్డంగా సంతకం పెడుతూ సగంలో ఆగి పోయింది. ఉలిక్కిపడి, ఫైలుని ఫొటోవద్ద మడిచి దగ్గరకు తీసుకొని చూశాను.'సుశీల కాదు కదా!'నాకు తల తిరుగు తున్నట్లని పించింది. హెచ్.సీని వెళ్ళమని చెప్పి, మెల్లగా సీట్లో నుండి లేచి కిటికీ వద్దకు వచ్చి నిల్చు న్నాను. ఆర్.టీ.సి. కాంప్లెక్సు నుండి బయ టకు చూస్తే విశాఖ నగరం కనుచూపు మేర కనిపిస్తుంది.'అంతా కలసివస్తే, సుశీల భాగ్యలక్ష్మి స్థానాన ఉండ వలసింది!'కళ్ళు గట్టిగా మూసు కున్నాను. జ్ఞాపకమనే తేరు కాల చక్రాన్ని మూడేళ్ళ వెనక్కి లాగింది.

ట్రైనింగు ముగించుకొని వచ్చి, ఇంట్లో పలకరింపులూ, భోజనాలూ అయాయని పించుకుని సుశీల కోసం స్కూటరు పైన వెళ్ళాను. నన్ను చూసి ఆశ్చర్యంతో, ఆనందం తో సుశీల ఎలా ఉక్కిరి బిక్కిరి అయిపోతుందో ఊహిస్తున్నప్పుడు ఒంటిపైన వీణతీగెలు మ్రోగి నట్లయింది. గుమ్మం వద్ద నన్ను చూసి "మీరా! ఎప్పుడు వచ్చారు?" అని అడిగింది. నేను నవ్వుతూ పుష్ప గుచ్ఛాన్ని ఆమె ముందు చాచాను. "ప్లీజ్! లోపలకు రండి. కాఫీ తీసు కుంటారా? విమ్మరసం తీసు కుంటారా?" అంటూ లోపలకు దారి తీసింది. నాకెందుకో మాటలు కరువయాయి. సుశీల మాత్రం వేగంగా మాట్లాడుతూ కబుర్లు చెపుతూంది. సుశీలలో మార్పు వచ్చింది. అది కొట్ట వచ్చి నట్లు కని పిస్తూంది. 'అపలింత వేగంగా మాట్లాడడం సుశీల ఎప్పుడు నేర్చుకుంది!' కొద్దిసేపు తరవాత ధైర్యం తీసుకొని ఆమె కళ్ళలోకి తేరిపార చూశాను. రెండు కళ్ళలోనూ అలజడి, అశాంతి. ఓనాడు నన్ను ఊహల ఊయలలో ఓలలాడించిన అమాయ కత్వం

యేది? ''సుశీ! నాకు ఒక కప్పు కాఫీ కావాలి.'' ఆమె మాటల ప్రవాహానికి అడ్డువచ్చి అడిగాను. ''ఇదుగో! ఫైవ్ మినిట్సులో వచ్చేస్తాను.'' అని వంటగది వేపు నడిచింది. అప్పుడు నేను నేనుగా లేనని ఆమె గ్రహించిందో లేదో తెలియదు. ఏదో అదృశ్యహస్తం నన్ను నడిపించింది. నూరు మూటల భారాన్ని మోస్తున్న వాడిలా శ్రమ పడుతూ లేచి మెదట పుష్ప గుచ్ఛాన్ని కిటికీ గుండా బయటకు విసిరాను. ఆ తరవాత చిన్న తెల్ల కాగితం అందుకొని నిల్చున్న పాటునే క్లుప్తంగా ఇలా రాశాను.

సుశీ!

నేను మీ యింట్లోకి వస్తున్నప్పుడు మీ యింటి ముంగిట నువ్వు వేసి ఉంచిన అందమైన ముగ్గు చెదిరి ఉండడం చూసి నొచ్చుకున్నాను. అది గుర్తుకు వచ్చి నేనిప్పుడు పడుతున్న యూతనకు నవ్వాలో యేడవాలో తేల్చుకోలేక పోతున్నాను. నేటి ఉదయం వేసిన ముగ్గే చెదిరి పోతున్నప్పుడు నిరుడు నేసిన ముగ్గు ఎలా నిలుస్తుంది!

## దారిమార్చిన కవులు

డాక్టర్ సి. నారాయణరెడ్డి మదరాసులో డాక్టర్ ఆరుద్రతో కలిసి 'మార్నింగ్ వాక్'కు వేళ్లేవారు. ఒకసారి-

సి.నా.రే: ఆరుద్రగారూ, రోజూ మనం ఈ దారినే వెళుతున్నా ఈ అడ్డదారి చూడలేదే?

ఆరుద్ర: అయితే పదండి ఈ 'అడ్డదారి'ని వెళదాం.

సగం దూరం వెళ్లాక చూస్తే దారికి అడ్డంగా తాడు కట్టి వుండడం చేత ఇద్దరూ తలవంచుకుని దాటారు. దాటుతూ,

సి.నా.రె: చివరికి 'తలవంపులు' తెచ్చారు మీ మదరాసులో ఆరుద్రగారూ.

ఆరుద్ర: 'అడ్డదారులు' తొక్కితే 'తలవంపులు' తప్పవు కదా!

- హరిశ్చంద్రప్రసాద్

నా రాకతో రెండు సత్యాలు తేలాయి. మొదటిది — నీ ప్రవర్తనలో యేదో మార్పు వచ్చిందని నేను విన్నది అబద్ధం కాదని. రెండవది—ఇకనువ్వు పాదానివి కావని. నువ్వు వచ్చి చూసేటప్పటికి నీ బెడ్ రూములో ఉన్న జపాన్ దేశపు ఫ్లవర్ వాజ్ నేలపడి విరిగి ఉంటుంది. ప్లీజ్! ఏమనుకోకు. నాకు సంబంధించిన యే స్మృతీ నీ చుట్టు పక్కల ఉండ కూడదనే అలా చేశాను.

బ్రతుకు అందమైనది. అందులో అది జోరు వయసులో మరీ లేతగా అందంగా ఉంటుంది. అందమైన నీ బ్రతుకును మరింత అందంగా మలచుకోవడానికి వీలుగా నీదారి నుండి తొలగి వెళ్ళిపోతున్నాను.

బెస్టాఫ్ లక్!

రాము

జ్ఞాపకాల ఊయల ఆగింది. 'బ్రతుకు అందమైనదే కాదు—చాలా పెళుసైనది కూడా!' కనురెప్పల నడుమ చోటు చేసుకొన్న తడిని తుడుచుకుంటూ సీట్లోకి వెళ్ళి కూర్చుని సుశీల పెన్షన్ పేమెంటు ఆర్డరుని పూర్తి చేశాను.

